# విశ్వంవాయిస్

7th ANNIVERSARY CELEBRATIONS

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 247 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 28 ఏప్రిల్ 2024 | పేజీలు : 12 | వెల: 2/-



DOWNLOAD APP

విశ్వంవాయిస్ మొబైల్ యాప్

ముఖ్య విశేషాలు:

* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ వివరాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్ , ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం



DOWNLOAD

www.viswamvoice.com/download


# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 2024 ఎన్నికల

# మేనిఫెస్టో విడుదల



తాడేపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :

ఆంధ్రప్రదేశ్‌లో గత 58 నెలల కాలంలో హామీలు అమలు చేసిన తీరు చరిత్రలోనే నిలిచిపోతుందని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా చిరునవ్వుతో ప్రజలకు తోడుగా ఉన్నామని, ఆఖరికి కోవిడ్ లాంటి కష్టకాలంలోనూ సాకులు చెప్పకుండా సంక్షేమం అమలు చేశామని సీఎం వైయస్ జగన్ చెప్పారు. తాడేపల్లిలో సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి వైయస్ఆర్‌సీపీ మేనిఫెస్టో 2024ను శనివారం ఉదయం విడుదల చేశారు. మేనిఫెస్టో అంటే పవిత్రమైన గ్రంథం. గతంలో ఎన్నికలప్పుడు రంగు రంగుల హామీలతో ముందుకు వచ్చేవారు. కానీ, మేం మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించాం. గత ఐదేళ్లలోనే మేనిఫెస్టోకు ప్రాధాన్యత వచ్చింది. ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో, అధికారి దగ్గర మేనిఫెస్టో ఉంది. రాష్ట్రంలో ప్రతీ ఇంటికి మేనిఫెస్టోను పంపించాం. ఓ ప్రొగ్రెస్ కార్డు మాదిరి ఏం ఏం చేశామన్నది ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తూ వచ్చాం. ఈ 58 నెలల్లో పథకాల్ని డోర్ డెలివరీ చేశాం. ఏ నెలలో ఏ పథకాల్ని ఇస్తామో చెప్పి మరీ అమలు చేశాం.

కానీ, 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశాం. 2014లోనూ నాకు బాగా గుర్తుంది. ఆనాడు కూడా చేయగలిగిందే చెప్పాం. అమలు చేసినా, చేయకున్నా.. చంద్రబాబులా హామీలు ఇచ్చేద్దామని చాలా మంది నా మంచి కోసమంటూ చెప్పారు. కానీ, నేను మాత్రం మోసపూరిత హామీల్లో చంద్రబాబుతో పోటీ పడలేకపోయా. చరిత్రలో చరిత్రహీనుడిగా మిగిలిపోకుండా ఉండేందుకు.. చేయగలిగింది మాత్రమే చెప్పా. 2019లో చేయగలిగిందే చెప్పా. చెప్పిందంతా చేసి చూపించి ప్రజలకు దగ్గరకు ఒక హీరోగా వెళ్తున్నా. ఇదీ గత ప్రభుత్వానికి

వివరాలు 2లో..

- ౦ండు పేజీల మేనిఫెస్టోను విడుదల చేసిన జగన్
- ఇప్పుడు అమలు చేస్తున్న పథకాల విస్తరణ
- 9 ముఖ్యమైన హామీలతో 2024 మేనిఫెస్టో
- రెండు విడతల్లో పెన్షన్ రూ. 3,500 దాకా పెంపు
- 66 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్న ఆంధ్ర రాష్ట్రం
- అమ్మ ఒడి, విద్యాకానుక, చేయూత కొనసాగింపు
- చేయూత 4 విడతల్లో రూ.75 వేల నుంచి రూ. లక్షా 50 వేలకు పెంపు
- అమ్మ ఒడి రూ. 2000 లకు పెంచుతాం రూ. 17,000 చేస్తాం
- తల్లుల చేతికి రూ. 15,000 అందిస్తాం
- కాపు నేస్తం పథకం కొనసాగింపు
- 4 దఫాల్లో రూ. 60,000 నుంచి రూ. 1,20,000 పెంపు
- దఫాల్లో ఈబీసీ నేస్తం 45,000 నుంచి రూ. 1.05 లక్షలకు...
- రైతు భరోసా రూ.13,500 నుంచి రూ.16,009 పెంపు
- కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింపు
- మత్స్యకార భరోసా కింద ఐదు విడతల్లో రూ. 50,000
- సున్నా వడ్డీ కింద రూ. 3,000,00 రుణం
- ఆటోలు, ట్యాక్సీలు కొనుగోలు వడ్డీ రాయితీ.
- ఆటోలకు, ట్యాక్సీలకు వచ్చే ఐదేళ్లలో రూ. 50,000
- వాహన మిత్రను ఐదేళ్లలో రూ. 50,000 నుంచి రూ. 1,000,00 పెంపు
- లారీ డ్రైవర్లు, టిప్పర్ డ్రైవర్లకు కూడా వాహన మిత్ర వర్తింపు
- రూ. 10,000,00 వరకు ప్రమాద బీమా
- చేనేతలకు ఏడాదికి రూ. 24 చొప్పున ఐదేళ్లలో రూ. 1,20,000
- వైయస్ఆర్ కళ్యాణమస్తు, షాదీ తోఫా కొనసాగింపు
- లా నేస్తం యధావిధిగా కొనసాగింపు
- అర్హులై ఇళ్ల స్థలాలు లేనివాళ్లందరికీ ఇళ్లు.. ఇళ్ల పట్టాల కొనసాగింపు
- నాడు-నేడు..ట్యాబ్‌ల పంపిణీ కొనసాగింపు,
- 2025 నుంచి ఒకటో తరగతికి ఐబీ సిలబస్
- స్విగ్గీ, జొమాటో లాంటి డెలివరీ కంపెనీల్లో పని చేస్తున్న గిగా సెక్టార్ ఉద్యోగులు ప్రమాదవశాత్తూ మరణిస్తే వైయస్ఆర్ బీమా వర్తింపు
- ఎస్సీ, ఎస్టీ కాలనీలకు ఉచిత కరెంట్
- వివిధ వర్గాలకు కొనసాగిస్తున్న సంక్షేమం గురించి మేనిఫెస్టోలో ప్రస్తావన
- మళ్లీ అధికారంలోకి రాగానే విశాఖే రాజధాని
- అమరావతిని శాసన రాజధానిగా చేస్తాం
- కర్నూలును న్యాయ రాజధానిగా అభివృద్ధి చేస్తాం






## ఉక్రెయిన్‌పై

# రష్యా భారీ దాడి..

## నాలుగు విద్యుత్ ప్లాంట్ల ధ్వంసం!

### శుక్రవారం అర్ధరాత్రి తర్వాత పరస్పర దాడులు

### 68 డ్రోన్ లను ప్రయోగించిన ఉక్రెయిన్

### రష్యాలోని రెండు ఆయిల్ రిఫైనరీలు, మిలటరీ ఎయిర్ ఫీల్డ్ ధ్వంసం

ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇటీవలి కాలంలో కొంత వెనక్కి తగ్గిన రష్యా.. మళ్లీ అతి భారీ స్థాయిలో దాడులకు తెగబడింది. ఉక్రెయిన్ లోని మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడమే లక్ష్యంగా.. శుక్రవారం అర్ధరాత్రి తర్వాత వరుసగా క్షిపణులతో విరుచుకుపడింది. ఈ దాడుల్లో ఉక్రెయిన్ లో కీలకమైన నాలుగు విద్యుత్ ప్లాంట్లు ధ్వంసమయ్యాయి. దీంతో ఆ దేశవ్యాప్తంగా కరెంటు సరఫరాపై నియంత్రణలను అమలు చేయాల్సి వస్తున్నట్టు ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు.

**మౌలిక సదుపాయాలే లక్ష్యంగా..**

పశ్చిమ దేశాల నుంచి అందుతున్న సాయంతో ఉక్రెయిన్ దీటుగా బదులిస్తుండటంతో.. రష్యా కొంత కాలం నుంచి ఉక్రెయిన్ లోని విద్యుత్ ప్లాంట్లు, ఇతర కీలక మౌలిక సదుపాయాలపై ఫోకస్ చేసింది. వాటిని ధ్వంసం చేయడం ద్వారా ఉక్రెయిన్ ను లొంగదీసుకోవచ్చని భావిస్తోంది. ఈ క్రమంలో రష్యా ఉక్రెయిన్ పై 34 క్షిపణులను ప్రయోగించిందని.. అందులో 21 క్షిపణులను మధ్యలోనే

వివరాలు 2లో..



## బాబాయ్ అన్నీ వదులుకుని

# ప్రజల కోసం వచ్చారు...

### ఆయనను చూసి గర్విస్తున్నాం: వరుణ్

### పిఠాపురం వచ్చిన వరుణ్ తేజ్

### బాబాయ్ పవన్ కల్యాణ్ కోసం ఎన్నికల ప్రచారం

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

జనసేనాని పవన్ కల్యాణ్ ఈ ఎన్నికల్లో పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. బాబాయ్ కి మద్దతుగా అబ్బాయి వరుణ్ తేజ్ రంగంలోకి దిగారు. ఈ మధ్యాహ్నం కుటుంబ సమేతంగా పిఠాపురంలోని పురుహూతికా అమ్మవారిని దర్శించుకున్న వరుణ్ తేజ్ ను మీడియా పలకరించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మా బాబాయ్ ఇక్కడ పిఠాపురం నుంచి ఎన్నికల బరిలో దిగుతున్నారు... ఆయనకు చాలా మంచి విజయం దక్కాలి అని కోరుకుంటున్నామని తెలిపారు. “ప్రజలకు మంచి చేయాలన్న సదుద్దేశంతో బాబాయ్ రాజకీయాల్లోకి వచ్చారు. ఓ కుటుంబంగా మేమంతా అండగా నిలిచేందుకు ఇవాళ పిఠాపురం వచ్చాం. ఈ క్రమంలో అమ్మవారి ఆశీస్సులు తీసుకునేందుకు ఇక్కడి ఆలయానికి వచ్చాం. ఇంట్లో వాళ్ల కోసం పనిచేయడం కాకుండా, ఇలా బయటికి వచ్చి ప్రజలే తన కుటుంబం అని భావించే వ్యక్తి పవన్ కల్యాణ్ మా బాబాయ్ ఎంతో డబ్బు ఉన్నా, అవన్నీ

వివరాలు 2లో..

# ప్రధాని మోడీ ఏపీ పర్యటన వాయిదా



ప్రధాని మోడీ ఏపీ పర్యటన వాయిదా పడినట్లు తెలుస్తోంది. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం మే 3, 4 తేదీల్లో మోడీ రాష్ట్రంలో పర్యటించాల్సి ఉంది. కానీ మే 7, 8 తేదీల్లో ఆయన ఏపీకి రానున్నట్లు సమాచారం. పీలేరు, విజయవాడ, రాజమహేంద్రవరం, అనకాపల్లిలో జరిగే బహిరంగ సభల్లో ప్రధాని మోడీ పాల్గొంటారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.



# జగన్ చేతులెత్తేశాడు..

- ఆ మేనిఫెస్టోలో ఏమీ లేదు: కోవూరు సభలో చంద్రబాబు
- నెల్లూరు జిల్లా కోవూరులో ప్రజాగళం సభ

టీడీపీ అధినేత చంద్రబాబు నెల్లూరు జిల్లా కోవూరులో ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఇటీవలే టీడీపీలో చేరిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రశాంతి రెడ్డి దంపతుల తరపున ప్రచారం చేశారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంటు స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తుండగా, కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా ప్రశాంతి రెడ్డి పోటీ చేస్తున్నారు. కోవూరు సభలో చంద్రబాబు ప్రసంగిస్తూ, ఈసారి ఎన్నికల్లో కూటమి విజయం సాధించడం ఖాయం, సైకో జగన్ మోహన్ రెడ్డి ఇంటికి పోవడం ఖాయమని అన్నారు. దానికితోడు ఇవాళ మేనిఫెస్టో అంటూ రాజీనామా కూడా చేసేశాడని, రాజకీయాలకు అస్త్రసన్యాసం చేశాడని ఎద్దేవా చేశారు. మన సూపర్ సిక్స్ ముందు జగన్ మేనిఫెస్టో వెలవెలబోయిందని, అందులో అసలేమైనా ఉందా అని ప్రశ్నించారు. యువతకు, రైతులకు, మహిళలకు ఏమైనా చెప్పాడా

వివరాలు 2లో..

## సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన

# ఢిల్లీ సీఎం కేజ్రీవాల్

### తన అరెస్ట్ విషయంలో ఈడీ ఏకపక్షంగా వ్యవహరించిందన్న కేజ్రీవాల్

### ఈడీని కేంద్రం ఎలా దుర్వినియోగం చేస్తుందో చెప్పడానికి తన అరెస్ట్ నిదర్శనమని వెల్లడి

### తమకు దక్షిణాది నుంచి ఎలాంటి ముడుపులు రాలేదని స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్**



లోక్ సభ ఎన్నికలకు ముందు మద్యం పాలసీ కేసులో తనను ఈడీ అరెస్ట్ చేయడం ద్వారా ఏకపక్షంగా వ్యవహరించిందని, విచారణ సంస్థను దుర్వినియోగం చేస్తున్నారని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శనివారం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. బీజేపీ ప్రత్యర్థి రాజకీయ పార్టీలను అణగదొక్కేందుకు ఈడీని ఉపయోగించుకుంటున్నాయని ఆరోపించారు. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఈడీ అఫిడవిట్ దాఖలు చేసింది. దీనిపై కేజ్రీవాల్ స్పందించారు. ఈడీని కేంద్రం ఎలా దుర్వినియోగం చేస్తుందో చెప్పడానికి తన అరెస్ట్ నిదర్శనమన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలకు సమాన పోరాటస్థాయి కల్పించాలన్నారు. లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించకముందే, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి రాకముందే తనను అరెస్ట్ చేసిన తీరు ఈడీ ఏకపక్ష వైఖరిని వెల్లడిస్తోందన్నారు. ఇదే సమయంలో కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఎన్నికల్లో అక్రమ పద్ధతుల్లో పైచేయి సాధించినట్లుగా ఆరోపించారు. మద్యం పాలసీ కేసుపై కూడా కేజ్రీవాల్ స్పందించారు. దక్షిణాదికి చెందిన గ్రూప్ నుంచి తమ పార్టీ ముడుపులు తీసుకున్నట్లుగా ఎలాంటి ఆధారాలు లేవన్నారు. గోవా ఎన్నికల ప్రచారంలో ఈ డబ్బును ఉపయోగించామనడం సరికాదన్నారు. తమ పార్టీకి ఒక్క రూపాయి కూడా రాలేదని, ఎలాంటి కచ్చితమైన ఆధారాలు లేకుండా ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. తనపై వచ్చిన ఆరోపణలు నిరాధారమన్నారు.

# కూటమికి అధికారం... మన భవిష్యత్తు బంగారం

- ఆలోచించండి... కూటమిని గెలుపించండి - అధికార ప్రజా ప్రతినిధులు నగరాభివృద్ధికి చేసింది శూన్యం
- 45, 46, 47, 48, 49 డివిజన్లలో రోడ్ షో - రోడ్డంతా పూల వర్షం... హారతులతో ఘన స్వాగతం
- భారీ జన సందోహంతో ముందుకు సాగిన ఆదిరెడ్డి.. పురంధేశ్వరి - వైకాపా నుంచి టీడీపీలోకి భారీ చేరికలు

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

మన భవిష్యత్తు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బంగారు బాట కావాలంటే త్వరలో జరగనున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన,బీజేపీ కూటమిని అధికారంలోకి తీసుకురావాలని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టిడిపి, జనసేన,బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), రాజమండ్రి పార్లమెంట్ కూటమి అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి పిలుపునిచ్చారు. స్థానిక 45, 46, 47, 48, 49 డివిజన్లో శనివారం వారు ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, జనసేన పార్టీ రాజమండ్రి ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ తదితరులతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురంధేశ్వరి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ..అభివాదం చేసుకుంటూ రోడ్ షో చేశారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలకు జరిగిన మేలు ఏమిలేదన్నారు. దోచుకో... దాచుకో నినాదంతో జగన్ పాలన కొనసాగిందని మండిపడ్డారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సంక్షేమ పాలన అందిస్తామన్నారు. సుందరీకరణను అభివృద్ధి అని భ్రమకల్పించిన ఎంపీ మార్గాని భరత్ రామ్ కళ్లు తెరిపించేలా తాము అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామన్నారు. భరత్ రామ్ తన ఎంపీ నిధులను సక్రమంగా వినియోగించకపోగా నగర పాలక సంస్థ సాధారణ నిధులతో మన రాజమహేంద్రవరం నగరంలో అనాలోచిత పనులు చేసి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడంతో పాటు ప్రజలను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేసారని ఆరోపించారు. టీడీపీ హయాంలో మంచి పాలన జరిగిందన్నారు. కూటమి అధికారంలోకి వస్తేనే ప్రతి వర్గానికి మేలు జరుగుతుందన్నారు. జగన్ మూసేసిన అన్న క్యాంటీన్లను తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మళ్లీ తెరచి పేదలకు అంకితం చేస్తామన్నారు. నాసిరకం మద్యంతో అనేక కుటుంబాలను రోడ్డున పడేసారని ఆరోపించారు. రాజమహేంద్రవరం నగరాన్ని తెలుగుదేశం పార్టీ ఏనాడో అభివృద్ధి చేసిందని, వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత చేసిందేమీ



లేదన్నారు. చంద్రబాబు పాలనలో ప్రతి ఒక్కరికీ మేలు జరిగిందని, అటువంటి మంచి పాలన కావాలంటే త్వరలో జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా, కమలం గుర్తుపై ఓట్లు వేసి దగ్గుబాటి పురంధేశ్వరిని ఎంపీగా గెలుపించాలని ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రజలను కోరారు. ఎంపీ అభ్యర్థిని దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ స్థానికులై... ప్రజా ప్రతినిధిగా ఉండి రాజమండ్రి నగరానికి ఏమీ చేయలేని వ్యక్తులు కూడా తనను స్థానికేతురాలు అంటూ సంభోదించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తనపై పసలేని వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. బీసీ కులాలను విడదీసి ఏర్పాటు చేసిన బీసీ కార్పొరేషన్ల ద్వారా ఏ ఒక్క బీసీకి మేలు జరగలేదన్నారు. అసలు ఆ కార్పొరేషన్లు ఎందుకు పెట్టారో అర్థం కాలేదన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చింది మొదలు ప్రజా వేదిక కూల్చివేతతో ప్రారంభించి విధ్వంసం పాలనకు తెరలేపిందన్నారు. అధిక ధరలు, పన్నులతో పేద ప్రజలపై అధిక భారాలు మోపారని మండిపడ్డారు. గోదావరి ప్రక్షాళన కోసం కేంద్రం నిధులు కేటాయిస్తే ఏం చేశారు ప్రశ్నించారు. వైకాపా పాలనలో పెరిగిపోయిన బ్లేడ్ బ్యాచ్... గంజాయి బ్యాచ్ల కారణంగా రాత్రి 7 గంటలకే బయట తిరగలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాజమండ్రి పట్ల తమకు పూర్తి అవగాహన ఉందని, తాము అధికారంలోకి వచ్చిన తరువాత టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతామన్నారు. దాని కోసం సైకిల్ గుర్తు పై ఓటువేసి ఆదిరెడ్డి శ్రీనివాస్ ను ఎమ్మెల్యేగా, కమలం గుర్తు పై ఓటు వేసి తనను ఎంపీ గా గెలుపించాలని కోరారు.

రోడ్డంతా పూల వర్షం... హారతులతో ఘన స్వాగతం :

భారీ జనసందోహంతో రోడ్ షో చేసిన ఆదిరెడ్డి శ్రీనివాస్, దగ్గుబాటి పురంధేశ్వరిలకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. రోడ్ షో ప్రారంభమైన 45వ డివిజన్ ఆనంద్ నగర్లోని సొసైటీ భవనం దగ్గర నుంచి 46, 49, 48, 47వ డివిజన్లోని టీవీ రోడ్డు ఆర్చ్ వరకు రోడ్ షో జరిగింది. రోడ్ షో ముగిసిన టీవీ రోడ్ వరకు రోడ్లన్నీ పువ్వులతో నిండిపోయాయి. స్థానిక టీడీపీ నాయకులు అన్ని ప్రాంతాల్లో పువ్వుల వర్షం కురిపించారు. అలాగే ఆయా డివిజన్లలోని మహిళలు హారతులు ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు.

ఆయా డివిజన్లల నుంచి 500 చేరిక :

ఆయా డివిజన్లలో భారీ రోడ్ షో నిర్వహించగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. వైఎస్సార్సీపీకి చెందిన 45వ డివిజన్ కు చెందిన విజ్జన మధుతన అనుచరులు, 46వ డివిజన్ కు చెందిన బొచ్చా రమణ తన అనుచరులు, 49వ డివిజన్ కు చెందిన మరియమ్మ తన అనుచరులు మొత్తం 500 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని, ఆదిరెడ్డి శ్రీనివాస్, దగ్గుబాటి పురంధేశ్వరి, గన్ని కృష్ణ, అత్తి సత్యనారాయణ, నగర టీడీపీ అధ్యక్షుడు రెడ్డి మణేశ్వరరావు, జనసేన పార్టీ రాజమండ్రి అధ్యక్షులు వై శ్రీను, క్లస్టర్ ఇంచార్జ్ లు కొయ్యల రమణ, మొకమాటి సత్యనారాయణ తదితరులు కండువాలు వేసి కూటమిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో అభిమానులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## సి పి యం అభ్యర్థుల గెలుపు కోసం సమవేశం



**చింతూరు విశ్వం వాయిస్ న్యూస్:**

చింతూరులోని సిపిఎం కార్యాలయంలో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ పార్టీల నాయకుల,ముఖ్య కార్యకర్తల సమన్వయ సమావేశం జరిగింది.ఇండియా వేదిక తరుపున పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులు అరకు పార్లమెంట్. అభ్యర్థి గా పోటీచేస్తున్న పి అప్పలనర్స, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యేగా లోత రామారావు ల గెలుపు కోసం పట్టుదలతో ప్రచారం చేయాలని,సమన్వయంతో పని చేయాలని నిర్ణయం చేయడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ తరఫున యర్రంశెట్టి శ్రీనివాసరావు, పల్లపు వెంకట్, పోడియం లక్ష్మణ్, కలుముల మల్లేష్ ,కాంగ్రెస్ పార్టీ తరఫున షేక్ అహమ్మద్ అలీ, బొక్కిలి ప్రసాద్,సోయం కన్నారావు,ఎస్ కే అక్బర్, సిపిఐ తరుపున ఎస్.కె రంజాన్ పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెసు పార్టీలో చేరిన యనమల కృష్ణుడు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో కాకినాడ జిల్లా తుని శాసనసభ నియోజకవర్గం తెలుగుదేశం సీనియర్ నేత యనమల కృష్ణుడు శనివారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జగన్ ను యనమల కృష్ణుడు ఆయనతోపాటు తెలుగుదేశం నేతలు పి.శేషగిరిరావు, పి.హరికృష్ణ, ఎల్.భాస్కర్ మర్యాద పూర్వకంగా కలిసి ముఖ్యమంత్రికి పూల మొక్కను బహూకరించారు. అనంతరం వీరికీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ సీపీ కండువాలను కప్పారు. పార్టీ సభ్యత్వం ఇచ్చారు. ఉ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖామంత్రి, తుని వైయస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దాడిశెట్టి రాజా, కాకినాడ వైయస్ఆర్ సీపీ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ పాల్గొన్నారు.

తెలుగు దేశం పార్టీని వీడానని, శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరతానని శుక్రవారం పాత్రికేయుల సమావేశంలో ప్రకటించిన కృష్ణుడు అన్నట్టే చేసారు. ఇక కృష్ణుడు ఇచ్చిన మాట ప్రకారం తుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాడిశెట్టి రాజా విజయానికి కృషి చేయాల్సి ఉంది. అవసరమైతే ఇటు ప్రత్తిపాడు, అటు పిఠాపురం నియోజకవర్గాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల విజయానికి ఎన్నికల ప్రచారం చేస్తానని కూడా యనమల శుక్రవారం ప్రకటించారు. ఐతే 42 ఏళ్ల పాటు తాను సేవలను అందించిన తెలుగు దేశం పార్టీని వీడడానికి గల కారణాలను వెల్లడించిన యనమల తాను వైయస్సార్ కాంగ్రెసు పార్టీలో చేరడానికి గల కారణాలను, పార్టీతో తనకు కుదిరిన సదవగాహనను కూడా యనమల కృష్ణుడే స్వయంగా ప్రకటించాల్సి ఉంది. పార్టీలో చేరాక మిగతా విషయాలను వెల్లడిస్తానని శుక్రవారం యనమల కృష్ణుడు ప్రకటించిన విషయం తెలిసిందే.

## వైసీపీలో చేరిన టీడీపీ నేత గునపర్తి

-పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక :** రాజమండ్రి నగరంలోని 25వ వార్డు టీడీపీ అధ్యక్షుడు గునపర్తి శివ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం నగరంలోని వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో గల ఎంపీ కార్యాలయంలో ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ సమక్షంలో శివ వైసీపీ కండువా కప్పుకున్నారు. శివతో పాటు ఆయన మిత్ర బృందం కూడా వైసీపీలో చేరారు. రాజమండ్రి నగర వైసీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి నేతృత్వంలో ఎంపీ భరత్ సమక్షంలో టీడీపీకి చెందిన పలువురు పార్టీలో చేరగా, వీరందరికీ వైసీపీ కండువాలు కప్పి ఎంపీ భరత్ సాదర స్వాగతం పలికారు. రాజమండ్రి సిటీలో పార్టీ విజయానికి, అదే విధంగా రాజమండ్రి లోక్‌సభ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ విజయానికి చిత్తశుద్ధితో పనిచేయాలని ఎంపీ కోరారు. నిస్వార్థంగా పార్టీ పటిష్టత, విజయానికి కృషిచేసిన ప్రతీ ఒక్కరికీ రేపు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సముచిత రీతిన సత్కరిస్తుందన్నారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తల సేవలకు వైసీపీ అధిష్టానం సరైన గుర్తింపు ఇస్తుందని చెప్పారు. కార్యకర్తలకు పెద్దన్నగా ఉండి మీ ఉన్నతికి కృషి చేస్తానని ఎంపీ భరత్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, పార్టీ పరిశీలకుడు రావిపాటి రామచంద్రరావు, వైసీపీ సీనియర్ నేతలు నందెపు శ్రీనివాస్, పాలిక శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ తమ్మారావు తదితరులు పాల్గొని గునపర్తి శివ, మిత్ర బృందానికి వైసీపీలోకి స్వాగతించి, అభినందించారు.

## డి.ఎల్.ఎస్.ఎ కార్యదర్శిని అభినందించిన అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**

ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె. ప్రకాష్ బాబును అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రతి నిధులు అభినం దించారు. శుక్రవారం జిల్లా కోర్టు ఆవరణ లోని డిఎల్ఎస్ఏ లో సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, డిసిపిసి మరియు విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గొట్టిముక్కల అనంతరావు, సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డిఎల్ఎస్ఏ ప్యానల్ న్యాయవాది ధర్నాలకోట వెంకటేశ్వరరావులు న్యాయమూర్తిని కలసి మొక్క అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ఎస్ఏ ప్యానల్ న్యాయవాదులు డి. త్రినాధ వెంకటేశ్వరరావు,మోహన వంశీ తదితరులు పాల్గొన్నారు.



## కూటమి అభ్యర్థి ఆనందరావు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నల్లా పవన్

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

అమలాపురం నియోజకవర్గం అల్లవరం మండలం కొమరగిరి పట్టణం గ్రామంలో ఎన్డీయే కూటమి (టీడీపీ, జనసేన, బీజేపీ) అభ్యర్థి అయితా బత్తుల ఆనందరావు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నల్లా పవన్ మెట్ల రమణ బాబు



## సంక్షేమ ప్రదాత జగనన్న పాలనను మరోసారి తెచ్చుకుందాం

- మంత్రి చెల్లుబోయిన వేణు - 26 వ డివిజన్లో జోరుగా ఇంటింటికి ప్రచారం

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ దినపత్రిక:**

సంక్షేమ ప్రదాత జగనన్న పాలనను మరోసారి తెచ్చుకుందామని మంత్రి, వైఎస్సార్సీపీ రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లబోయిన శ్రీనివాస్ వేణు గోపాల కృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక 26 వ డివిజన్లోని మాజీ కార్పొరేటర్ మెరపల శ్యామలరావు,రాజమౌళి ఆధ్వర్యంలో ఇన్నీసుపేట, స్టేడియం రోడ్డు,సాయికృష్ణ థియేటర్ తదితర ప్రాంతాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరించి జగన్ ఐదేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పాలను, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం మంత్రి వేణు మాట్లాడుతూ సచివాలయం కేంద్రంగా అభివృద్ధి సంక్షేమాన్ని అమలు చేసి ఇంటికే సంక్షేమాన్ని అందించిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. 31 లక్షల ఇళ్లు మంజూరు చేసి దేశంలోనే చరిత్ర సృష్టించిన రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రానికి పేరు తీసుకొచ్చారన్నారు. విద్య, వైద్యానికి పెద్దపీట వేసారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సచివాలయ వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చింది విజన్ ఉన్న మన జగనన్న మాత్రమేనని... జగనన్న పాలనతో మన కుటుంబాల్లో మంచి మార్పు వచ్చిందన్నారు. ఆ మార్పు కొనసాగేందుకు మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపు. ఇంట్లో ఫ్యాన్ ఉండాలి.. సింక్లో గ్లాస్ ఉండాలి.. ఇంటి బయట సైకిల్ ఉండాలి... జనం గుండెల్లో జగన్ ఉండాలి.. అంటూ ఉత్సాహపరిచారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలన్న, ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు చేరాలన్న ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించినవలసిందిగా కోరారు. నవరత్నాల్లాంటి సంక్షేమ పథకాలతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నారన్నారు. కుల మత వర్గ బేధాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా నేరుగా ఇంటికే సంక్షేమ లబ్ధి అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ కు మాత్రమే దక్కుతుందన్నారు. కూటమి పేరుతో ప్రజలను మోసం



చేసేందుకు వస్తున్న చంద్రబాబు కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చెయ్యని అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సాధ్యమైందన్నారు. గడిచిన ఐదేళ్లలో మీ ఇంటి బిడ్డగా జగనన్న ప్రతి ఒక్కరికి సంక్షేమా అందించారు.. మరోసారి జగనన్నను ఆశీర్వదించండి.. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలుపించి జగన్ను ముఖ్యమంత్రి చేయాలని మంత్రి చెల్లుబోయిన వేణు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మింది నాగేంద్ర,బట్లంకి నాగ ప్రకాష్,అంగాడ సత్య ప్రియ,పేంట శివ,చీకురుమిల్లి చిన్నా,,డాక్టర్ పద్మలత,కోల్లి దీపు, డాక్టర్ బాబ్జీ, చాప రాజా,ఓదూరి రామకృష్ణ, దమ్ము ప్రసాద్,కారం సుస్మిత,కొండపల్లి పట్టియ్య,వంశీ,బిల్డర్ చిన్నా, దుంపా చంద్రారెడ్డి,బాషా,దారపురెడ్డి రామకృష్ణ,కేబుల్ శ్రీను,పడమటి కామరాజు, నాగమణి,బూర కనకలింగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక హెూదా, ప్రజా సమస్యలపై రాజకీయ పార్టీలను నిలదీయండి

- రాజమండ్రికి చేరుకున్న జనచైతన్య యాత్ర

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**

ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా ప్రజా సమస్యలపై ఎన్నికల్లో ఓట్ల కోసం వస్తున్న రాజకీయ పార్టీల నాయకులను నిలదీయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, అఖిలభారత కార్మిక సంఘాల సమాఖ్య, అరుణోదయ సాంస్కృతిక సామాఖ్య, ప్రగతిశీల మహిళా సంఘం పీవో డబ్ల్యూ (స్త్రీ విముక్తి), పీడీఎస్యు (విజృంభణ) సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను లేవనెత్తుతూ ఏప్రిల్ 14న నెల్లూరు జిల్లా నుండి మే 5 శ్రీకాకుళం జిల్లా వరకు జరుగుతున్న జన చైతన్య యాత్ర నేడు రాజమండ్రి చేరుకున్న సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్ లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ నెల్లూరు,ప్రకాశం, ఒంగోలు, గుంటూరు, కృష్ణ, పశ్చిమగోదావరి జిల్లాలో ఈ యాత్ర సాగుతున్న క్రమంలో ఆయా జిల్లాలో అనేక సమస్యలు మా ముందుకు వచ్చాయని ఈ సమస్యలపై ప్రజల్ని చైతన్యం చేసి పాలకులపై ఉద్యమం చేపడతామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ప్రధానంగా నెల్లూరు జిల్లాలో గల తెలుగు గంగా, కండలేరు ప్రాజెక్టు నిర్వాసితులకు నేటికీ పునరావసం కల్పించలేదని, అలాగే గుంటూరు జిల్లాలో మెట్ట ప్రాంతంలో సాగుభూములకు సాగునీరు అందించకపోగా కనీసం మంచినీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే కృష్ణాజిల్లా తీర ప్రాంత భూములకు సాగునీరు లేక భూములు పడావుగా ఉన్నాయని ఎలాంటి ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండానే ఇరిగేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, అలాగే పశ్చిమగోదావరి జిల్లాలో కొల్లేరు మంచినీటి సరస్సును కాలుష్యంతో నింపి భూస్వాములు రాజకీయ నాయకులు తమ స్వలాభం కోసం కొల్లేటి సరస్సును కాలుష్య కారకంగా మారుస్తున్నారని వారు విమర్శించారు. ప్రధానంగా విదేశాల నుండి లక్షలాది ప్లెయింగ్ పక్షులకు అడ్డా అయినా కొల్లేరు నీటి సరస్సును బడా రాజకీయ నాయకులు కబ్జా చేస్తున్నారని వారు ఆరోపించారు. పశ్చిమ ఏజెన్సీ అయినా టీ నర్సాపురం,చింతలపూడి కన్నాపురం జంగారెడ్డిగూడెం కోయిలగూడెం తదితర మండలాల్లో లక్షలాదిమంది ఆదివాసీలు జీవిస్తున్నప్పటికీ ఈ ఆదివాసీలను 1/70 పరిదిలోకి తీసుకురాకుండా, గిరిజనేతర భూస్వాములకు కొమ్ము కాస్తున్నారని వారు విమర్శించారు.




పోలవరం ప్రాజెక్టు ప్రారంభించి నేటికీ దశాబ్దాలు గడుస్తున్న పూర్తి కాకపోగా ఈ ప్రాజెక్టు వల్ల నిర్వాసితులైనా అమాయక గిరిజనులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని సరైన పునరావాసం కల్పించకుండా ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ను అమలు చేయకుండా పాలకులు వంచిస్తున్నారని వారు దుయ్యబట్టారు. కావున ఓట్ల కోసం వచ్చే రాజకీయ పాలక పార్టీను నిలదీయాలని, డబ్బు, మద్యం,ప్రలోబాలకు లోబడవద్దని తమ సమస్యలపై ఎన్నికల అనంతరం ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు,రాష్ట్ర నాయకులుకొండ దుర్గారావు, సింగోతు నాగేందర్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్, అధ్యక్షులు వల్లూరి రాజబాబు,అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షులు కే అంజిబాబు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి యు సుధాకర్, ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ (స్త్రీ విముక్తి) నాయకురాలు బి గంగ, పిడిఎస్యు (విజృంభణ) రాష్ట్ర నాయకులు కే సతీష్, కళాకారులు రామన్న, రాకేష్, అరుంధతి,రాజేశ్వరి,నిషా తదితరులు ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి.

## ఆధ్యాత్మిక సంస్కృతికి మూలం భారతీయ నృత్యం.

- ప్రముఖ పాత్రికేయులు వల్లీశ్వర్



**హైదరాబాద్,విశ్వం వాయిస్ దినపత్రిక:**

భారతీయ నృత్యాలు అనాదిగా వస్తున్న పరంపర అని, శాస్త్రీయ నృత్యాలు జాతి మహనీయ మహర్షుల వరాలని,నృత్యం ఎన్నో సంవత్సరాలు కృషి చేస్తే కానీ రాదని,ముద్రలు,హవా భావాలు ఎంతో ముఖ్యమని ,అతి క్లిష్టమైన కళ నృతం అని ప్రముఖ పాత్రికేయులు, రచయిత గుండు వల్లీశ్వర్ అన్నారు.

**నల్లకుంట శ్రీ శృంగేరి శంకర్ మఠం**

శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారతీయ కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.

కీర్తన (బెంగుళూరు) ఆనంద నర్తన గణపతి,జయదేవ్ అష్టపదులు, బృందావన నిలయే, రంజని నిరంజని,రుక్మిణి ప్రవేశ దరువు నృత్యలను అద్భుతంగా నర్తించి ప్రశంసలు అందుకున్నారు.కీర్తన ఆధ్వర్యంలో ఆమె శిష్యురాళ్ల శాన్వి,తేజస్విని,వాన్య,ఖ్యాతిపార్వతి వల్లభ ,అష్టపదులను చక్కగా అభినయించి.పలు నృత్యలను కన్నుల పండువగా ప్రదర్శించారు.,

శ్రీ శృంగేరి శంకర్ మఠం కార్య నిర్వహణా అధికారి కృష్ణారావు సౌజన్యంతో జరిగిన కార్యక్రమము లో ప్రముఖ పాత్రికేయులు గుండు వల్లీశ్వర్ ముఖ్య అతిథిగా విచ్చేయగా యువ కళ వాహిని అధ్యక్షులు లంకా లక్ష్మి నారాయణ సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా తరంగిణి మ్యూజిక్ ఎండ్ డాన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు పద్మజా విశ్వాస్ పాల్గొని కళాకారులకు జ్ఞాపికలు,ప్రశంసా పత్రాలు అందచేశారు.సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి వందన సమపర్ణ చేశారు.

## ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ, గోపాల స్వామి వారిని దర్శించుకున్న ఎన్నికల పరిశీలకులు



**కొత్తపేట ఆత్రేయపురం ఏప్రియల్ 27. విశ్వం వాయిస్ న్యూస్**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల పరిశీలకులు ప్రదీప్ కుమార్, ఏపీ స్టేట్ ఎలక్షన్ జనరల్ అబ్జర్వేర్ అధికారి ప్రదీప్ కుమార్ ఐ ఏ ఎస్. ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ %ు% గోపాల స్వామి వారిని దర్శించుకొనియున్నారు. వారికి దర్శనం అనంతరం ఆశీర్వచనం, శ్రీ స్వామి వారి ఫొటో, చరిత్ర పుస్తకం, శేషవస్త్రంతో సత్కరించడమైనది అని కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

## గుడ్డుతో ఆరోగ్యం



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** కోడిగుడ్డుతో ఆరోగ్యం ఉన్నందున ప్రతి ఒక్కరు రోజు వాటిని సూపర్ గుడ్డుగా తీసుకోవాలని విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ లో లయన్స్ క్లబ్ కాకినాడ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక రోగులకు గుడ్లు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్డులో 13 ముఖ్యమైన విటమిన్లు ఉన్నాయని అన్నారు. విటమిన్ ఏ, ఈ, బి- 5, బి 12, ఐరన్, అయోడిన్ ,ఫాస్పరస్ వంటివి ఉన్నాయని అన్నారు. ప్రకృతి ప్రసాదించిన గుడ్డు సూపర్ ఫుడ్ అని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్వారంపూడి అవినాష్ రెడ్డి, రవికుమార్, అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, రేలంగి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## అడుగడుగునా జననీరాజనాలతో జోరుగా సాగుతున్న టిడిపి జనసేన బిజెపి ప్రచారం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**
తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చిన్న కొండేపూడి గ్రామంలో రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజలకు చేరువచేస్తూ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణని అఖండ మెజార్టీ తో గెలిపించాలని రాజానగరం నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి, నా సేన కోసం నా వంతు కమిటీ మెంబర్ బత్తుల వెంకటలక్ష్మి తమ ప్రచారాన్ని కొనసాగించారు. ఉదయం నుండి ఉధృతంగా ఎన్నికల ప్రచారం కొనసాగుతూ మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రతీ ఇంటికీ తిరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజా పరిపాలన తీసుకురావడానికి మన ఆశలకు, ఆకాంక్షలకు వారధి రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి గాజుగ్లాస్ గుర్తుపై ఓటు వేసి జనసేన, తెలుగుదేశం,బిజెపి పార్టీలు బలపరచిన మన బత్తుల బలరామకృష్ణను గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చిన్న కొండేపూడిలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి బత్తుల వెంకటలక్ష్మి ఎన్నికల ప్రచారం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్**
తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చిన్న కొండెపూడి గ్రామంలో రానున్న సార్వత్రికి ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపే లక్ష్యంగా రాజానగరం నియోజకవర్గ శాసనసభ స్థానం నుండి తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేయుచున్న బత్తుల బలరామకృష్ణను అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి జనసేన పార్టీ నా సేవ కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ప్రతి ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి గాజు గ్లాసు పై మీ ఓటును వేసి బత్తుల బలరామకృష్ణను గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా గళం... విజయ పదం

- మెయిన్ రోడ్డులో కూటమి అభ్యర్థులు ఆదిరెడ్డి...పురంధేశ్వరి మహిళలతో భారీ ర్యాలీ
- భారీగా తరలివచ్చిన మహిళలు
- వారితో కలిసి పాదయాత్ర చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, అనుశ్రీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**
ఎన్నికల నేపథ్యంలో మహిళా గళం... విజయ పదమై నడిరచింది. రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురంధేశ్వరిలకు మద్దతుగా డీలక్స్ సెంటర్ నుంచి కోటగుమ్మం సెంటర్ వరకూ భారీ నిర్వహించారు. వేలాది మంది మహిళలు వెంట రాగా కూటమి అభ్యర్థులు ఆదిరెడ్డి శ్రీనివాస్, దగ్గుబాటి పురంధేశ్వరిలు ప్రజలకు అభివాదం చేస్తూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ తదితరులతో కలిసి డీలక్స్ సెంటర్ నుంచి కోటగుమ్మం సెంటర్ వరకూ పాదయాత్ర చేసుకుంటూ ముందుకు కదిలారు. కోటగుమ్మం సెంటర్‌లో పాదయాత్ర ముగిసిన తరువాత అక్కడ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ, రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజమండ్రి పార్లమెంట్ కూటమి అభ్యర్థిని దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడారు. దక్షిణ కాశీగా పిలువబడే రాజమహేంద్రవరాన్ని వైకాపా ప్రజా ప్రతినిధులు బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్, డ్రగ్స్‌లకు నిలయంగా మార్చేశారని ఆరోపించారు. మహిళలపై అనేక దాడులు జరిగాయన్నారు. ఇటీవల ఒక డాక్టర్ ఫ్యామిలీ పట్ల బ్లేడ్ బ్యాచ్ దాడి చేసిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌లను నిర్మూలిస్తామన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ బిల్లులు, పన్నులు, పెట్రోలు, నిత్యావసర వస్తువుల ధరలు, విపరీతంగా పెరిగిపోయాయన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత మనం 4 వేలు పెన్షన్ ఇస్తామంటే అదే ధోరణిలో జగన్ కూడా పెన్షన్ పెంచుకుంటూ పోతామంటున్నారని విమర్శించారు. జగన్ ఏలుబడిలో ప్రశ్నించిన వారిపై దాడులు చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకు జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. అప్పులాంధ్రప్రదేశ్‌గా మార్చేశారన్నారు. డబ్బులు కోసం ప్రభుత్వ ఆస్తులను తనఖా పెట్టడం బాధకరమన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ఇక రాజమండ్రి విషయానికి వస్తే ఎంపీ, ప్రస్తుతం వైకాపా తరపున రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మార్గాని భరత్ రామ్ వ్యాపారులను అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. కరోనా కాలంలో వ్యాపారాలు లేక ఆందోళన చెందుతున్న వారికి మళ్లీ దెబ్బ తగిలేలా పనులు చేశారన్నారు. మెయిన్ రోడ్డులో అవసరం అవసరం లేకపోయినా వ్యాపారులను సంప్రదించకుం%ఖ% సెంట్రల్ ల్కెటింగ్ ఏర్పాటు చేయడం, దానవాయిపేట, ప్రకాశం నగర్ తదితర ప్రాంతాల్లో రోడ్లు తవ్వేసి నెలల తరబడి పనులు చేపట్టడం వల్ల వ్యాపారాలు లేక వ్యాపారులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తమ వ్యాపారాలు జరగకపోతే షాపుల అద్దెలు, సిబ్బందికి జీతాలు, విద్యుత్ బిల్లులు, పన్నులు ఎలా చెల్లిస్తామని వ్యాపారులు ప్రశ్నిస్తున్నారన్నారు. ఎన్టీయే కూటిమి అందరికీ అండగా ఉంటుందని, అధికారంలోకి వచ్చిన తరువాత అందరి సమస్యలు పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు మారాలంటే సైకిల్ గుర్తుపై ఓట్లేసి ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను ఎమ్మెల్యేగా, కమలం గుర్తుపై ఓట్లేసి దగ్గుబాటి పురంధేశ్వరిని ఎంపీగా గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో యువకులు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

# ముమ్మిడివరం మండలంలో జోరుగా సాగుతున్న బుచ్చిబాబు ఎన్నికల ప్రచారం

### అడుగడుగున హారతులు ఇస్తున్న మహిళలు

**ముమ్మిడివరం ( విశ్వం వాయిస్ న్యూస్ )**
ముమ్మిడివరం మండలంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీ ఉమ్మడి అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు ముమ్మిడివరం మండలం ఠాణేలంక , పల్లవారిపాలెం, క్రాప చింతలపూడి పాలెం, కమిని గ్రామాలలో ప్రచార కార్యక్రమం 10వ మైలరాయి సెంటర్ నుండి ఎన్నికల ప్రచారాన్ని శనివారం జరిగింది. ముమ్మిడివరం మండల అధ్యక్షులు అర్ధాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రచారం ప్రారంభించారు, గ్రామాల్లో ప్రజలు ముందుకు వచ్చి దాట్ల బుచ్చిబాబుకు ఘన స్వాగతం పలుకుతూ , మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు, ముమ్మిడివరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు మాట్లాడుతూ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే అది ఒక్క నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని బుచ్చిబాబు అన్నారు, ఈ 5 సంవత్సరాల కాలంలో జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాలను అణగదొక్కుతూ తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని పబ్జి గేమ్ లాడుతూ పైశాచిక ఆనందాన్ని అనుభవించారే తప్ప ప్రజల్లోకి వచ్చి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆలోచన లేకపోవడం ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు చేసుకున్న దురదృష్టం అన్నారు, ఇప్పుడు ఎన్నికలు వచ్చేసరికి మరో అవకాశం ఇవ్వాలని మరోసారి మభ్య పెట్టడానికి సిద్ధమయ్యారు గొడ్డలి వేటు ,కోడి కత్తి పోయి ఇప్పుడు గులకరాయి ఇంకా ఎన్నాళ్లు కపటనాటకాలు? ఈ కపట నాటక సూత్రధారి జగన్మోహన్ రెడ్డికి గట్టిగా బుద్ధి చెప్పాలని , వైసీపీకి ఓటు వేసి ఒకసారి మోసపోయిన ప్రజలు మరొకసారి మోసపోవడానికి సిద్ధంగా లేరని బుచ్చిబాబు అన్నారు. మండలంలో ఎక్కడికి వెళ్లినా ప్రజల ఘనస్వాగతం పలుకుతూ సాలువాలు కప్పుతూ, పూల వర్షం కురిపిస్తూ ప్రజలు ఆనంద ఉత్సవాలతో ఆయనకు స్వాగతం పలికారు బుచ్చిబాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చెల్లి వివేకానంద, రాష్ట్ర కార్యదర్శి గుత్తుల సాయి, మాజీ మార్కెటింగ్ చైర్మన్ గొలకోటి దొరబాబు,రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి చెల్లి అశోక్, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు తాడి నరసింహారావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పొద్దోకు నారాయణరావు, దొమ్మేటి రమణ కుమార్, గుద్దటి జమ్మి , వేగిరవుతూ రాజబాబు , గోదాసి పుండ్రేస్ ,చిక్కాల అంజిబాబు, దంగేటి శ్రీను గొల్లపల్లి గోపి, పొత్తూరి విజయభాస్కర్ వర్మ బొక్క సత్యనారాయణ ఇసుకపట్ల వెంకటేశ్వరరావు కొప్పిశెట్టి శేట్ జగతా జానకిరామయ్య కొప్పిశెట్టి శ్రీను ఇసుకపట్ల ఈశ్వర్ కుమార్ పాత్రుని బుజ్జి నాగేశ్వరరావు నడుంపల్లి శ్రీనివాసరాజు, మిమ్మితీ చిరంజీవి, కుంచనపల్లి సురేష్ కుంచనపల్లి నారాయణ బొంతు నాగరాజు చిక్కాల పనసయ్య వాసంశెట్టి మోహన్ బొక్క రుక్మిణి మెండి కమల వాసంశెట్టి అమ్మాజీ కుడిపూడి మల్లేశ్వరి దున్నాల నాగమణి , గిడ్డి రత్నశ్రీ , జనసేన నాయకులు పాటి సతీష్, మద్దెం శెట్టి పురుషోత్తం, దూడల స్వామి, లంకలపల్లి జమ్మి, మోకా బాల ప్రసాద్ , కొప్పిసెట్టి గణేష్ , ఎలమంచిలి బాలరాజు,కాశి లాజర్ ,చింతలపూడి కొండబాబు,బూరుగు కళ్యాణ్ , పల్ల రాజబాబు, చుట్టుగుళ్ళ తిరుపతిరావు, గద్దం శ్రీనివాసరావు, వాకపల్లి రత్నం, కోరసిక శివ, కోరుకొండ శివ, మొదలగు వారు పాల్గొన్నారు, ప్రచార యాత్రలో ఈరోజు తానేలంక పెద్ద పేటలో బుచ్చిబాబు గారి ఆధ్వర్యంలో 50 మంది వైయస్సార్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి బుచ్చిబాబు గారు కండువా కప్పి ఆహ్వానించారు, కొంకి అంబేద్కర్, జనపల్లి నాగేశ్వరరావు, వాకపల్లి వెంకటరమణ నక్క వెంకట రమణ, గిడ్డి వెంకటరమణ, జనిపల్లి సుబ్బరాజు, దేవరాజు జనిపల్లి దేవరాజు, గుదే అన్నవరం, చప్పిడి నరసింహమూర్తి, పెదపూడి శ్రీను, జనపల్లి వెంకటకృష్ణ, జనిపల్లి బాబులు, వాకపల్లి నాగలక్ష్మి, జనపల్లి సత్యవతి, జనపల్లి సావిత్రి, వాకపల్లి సూర్యకాంతం, జనిపల్లి వెంకటేష్, చిన్నం జాని , పార్టీలో జాయిన్ అవ్వరు.




# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు ఇండియా కూటమి కృషి

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
సిపిఐ, సీపీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుల ఉమ్మడి సమావేశంలో నిర్ణయం.
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో జాతీయ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు మరియు అసెంబ్లీ అభ్యర్థుల గెలుపుకు ఇండియా కూటమిలో ఉన్న సీపీఐ, సీపీఎం, ఆమ్ ఆద్మీ పార్టీల నాయకులు సమష్టిగా కృషి చేయాలని ఈ రోజు అమలాపురంలో జరిగిన సంయుక్త సమావేశంలో నిర్ణయించడం జరిగింది. స్థానిక సామ్రాట్ హోటల్లో జరిగిన ఇండియా కూటమి సమావేశానికి పట్టణ అధ్యక్షులు ఒంటెద్దు బాబి కూటమి నాయకులను ఈ సమావేశానికి ఆహ్వానించారు సిపిఐ జిల్లా కార్యదర్శి సత్తిబాబు అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కారెం వెంకటేశ్వరరావు, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకట్లో అబ్బాయి, యార్లగడ్డ రవీంద్ర, అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి జంగా గౌతమ్ లు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ విద్వేష రాజకీయాలను, రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి వ్యతిరేక పాలనను ఓడించాలని, అదేవిధంగా బిజేపీ తో పొత్తు పెట్టుకున్న తెలుగుదేశం, జనసేన కూటమిని కూడా ఓడించాలని జిల్లా ప్రజలకి ఈ సమావేశం పిలుపునిచ్చింది.

**జగన్ పాలనలో బలహీన వర్గాలకు అన్యాయం.**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి జంగా గౌతమ్ మాట్లాడుతూ వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి కి బలహీన వర్గాల నాయకులు అంటే లెక్కలేదని , దళితులు, గిరిజనులు, బీసీల ఆత్మగౌరవం కోల్పోయి బతకాలని జగన్ భావిస్తున్నారని అన్నారు. జగన్ పాలనలో దళితుల 27 సంక్షేమ, అభివృద్ధి పథకాలను జగన్ రెడ్డి నిలుపు చేశారని, ఎమ్మెల్యేల బదిలీలలో కానీ , సీట్లు నిరాకరించడంలో కానీ ఎక్కువ మంది బలహీన వర్గాలే ఉన్నారని ఇది వివక్షేనని చెప్పారు. ఒక దళిత మంత్రి, ఒక బీసీ ఎమ్మెల్యే ల ఇళ్లు తగలబడితే కనీసం పరామర్శ కూడా చేయని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనీ జంగా గౌతమ్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే 9 గ్యారెంటీ లను అమలు చేస్తామని చెప్పారు. ఎమ్మెల్యే అభ్యర్థులు కొత్తపేట రౌతు ఈశ్వరరావు, మండపేట పాలెపూ ధర్మారావు, రాజోలు సరెల్ల ప్రసన్న కుమార్, అమలాపురం అయితాబత్తుల సుభాషిణి, రామచంద్రాపురం కోట శ్రీనివాసరావు లు పాల్గొని ఇండియా కూటమి సహాయాన్ని సహకారాన్ని కొరారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి సిపిఐ, సిపిఎం, ఆమ్ ఆద్మీ పార్టీల ముఖ్య నాయకులు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ ఆరిఫ్, మాచవరం శివన్నారాయణ, వడ్డీ నాగేశ్వరరావు, కుడిపూడి శ్రీనివాసరావు,ఒంటెద్దు బాబి, దామిశెట్టి జయ, షకీలా, మండలాల అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.



## అలయన్స్ సేవలు విస్తృతం చేయాలి: డా. చప్పిడి

### అలయన్స్ 106 గవర్నర్ గా అలై వనుం శ్రీనివాసరావు




**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** గ్రామ స్థాయిలో కూడా మంచి సేవలు అందించాలని దానికి తగినట్లుగా అలయన్స్ సేవలు విస్తృతం చేయాలని అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్ పర్సన్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. రాజమండ్రి వైశ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన డిస్ట్రిక్ట్ కోర్ కమిటీ సమావేశంలో డాక్టర్ వెంకటేశ్వరరావు ప్రసంగించారు. జిల్లా గవర్నర్ అలై వనం శ్రీనివాస్ క్యాబినెట్ సభ్యుల్ని ప్రకటించారు. క్యాబినెట్ జిల్లా కార్యదర్శిగా అలై కిరణ్ కుమార్, కోశాధికారిగా జె. కృష్ణ ప్రసాద్ జిల్లా పిఆర్వోగా అలై దిలీప్ కుమార్ సదనాని, జిఏఆర్ గా అలై చెక్క త్రినాధ్ రీజియన్ చైర్ పర్సన్స్ గా అలై యమ్ దుర్గా సుభద్ర, అలై జి. మాధవి లత, అలై మాధవ రావు, జోన్ ఛైర్పర్సన్సగా అలై ముద్దన వెంకటేష్ అలై నాగేంద్ర, అలై రజని గౌరి, అలై ప్రసన్న లక్ష్మి, అలై పద్మలత, మెర్లో డిసిలుగా అలై శ్రీకన్య, అలై లీల, అలై సింగంశెట్టి పద్మ, అలై అడప వరప్రసాద్, అలై సాయి సుధ, అలై కరగాని వరలక్ష్మి, ఇతర డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్ లను కాబినెట్ మెంబెర్స్ ను నియమించటం జరిగింది. 106 జిల్లా కు 2024-25 సంబందించిన డిస్ట్రిక్ట్ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ అలై మాటూరు శిరీష, పూర్వపు డిస్ట్రిక్ట్ గవర్నర్లు అలై టి. వి. వరలక్ష్మి, అలై కొయ్యన కుమారి, జిల్లా ఉప గవర్నర్ అలై కె. వి. వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాను గుర్తుకు ఓటేయండి.. పథకాలు అందుకోండి



**కరప, విశ్వంవాయిస్ న్యూస్:** ఫ్యాను గుర్తుకు ఓటేయండి.. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందుకోండి అంటూ నడకుదురు గ్రామసర్పంచ్ దేగల లలితకుమారి, ఎంపీటీసీలు పైలా రామతులసి, ముమ్మిడి బుచ్చిబాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నడకుదురు గ్రామనాయకులతో కల్సి వారు ఇంటింటికీ తిరిగి సీఎం జగన్ సారధ్యంలో కాకినాడరూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు గ్రామంలో చేసిన అభివృద్ధి పనులు, ప్రజలకందించిన సంక్షేమ పథకాలను వివరించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ పథకాలు అమలు చేసిన నాయకుడు జగనన్నతోనే సాధ్యమని అన్నారు. తిరిగి రాష్ట్రంలో అలాంటిపథకాలు అమలు చేయాలంటే తిరిగి మనం జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాలని అన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంతో సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే అందరూ కలిసి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కురసాల కన్నబాబు, ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ను గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు పైలా గోవిందు, వై.కృష్ణార్జున, పోతల లోవప్రసాద్, యేమాటి ఏసు, దాలిపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు చూసే వైస్సార్ ప్రభుత్వం విజయం సాధిస్తుంది

### వైస్సార్సీపీ అభ్యర్థి విశ్వరూప్



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**
ఐదు సంవత్సరాలలో వైయస్సార్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయ డంలో ఎన్నికలలో కూడా ఘన విజయం సాధిస్తుందని వైయస్సార్ అభ్యర్థి విశ్వరూప్ తెలిపారు. శనివారం గోడి,గోడిలంక గోడతిప్ప గ్రామాలలో ఇంటింటికి ప్రచారం చేసి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి విజయానికి కృషి చేయాలని అని ప్రజలను విశ్వరూప్ కోరారు. అలాగే ఇంటింటికి సంక్షేమ పథకాలు అందినవా లేవా అని ప్రతి ఓటరిని అడిగి తెలుసుకుని అర్హులందరికీ సంక్షేమ పథకాలు వచ్చాయని అన్నారు. రైతులకు రైతు భరోసా కేంద్రం ద్వారా అర్హులందరికీ రైతు భరోసా ఇవ్వటం జరుగుతుందని తెలియజేశారు. ఈ ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఫ్యాను గుర్తుకు ఓటేసి నా గెలుపుకి కృషి చేయాలని ఆయన ప్రతి ఒక్కరికి తెలిపారు,
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, ఎంపీపీ ఇళ్ల శేషారావు,వైస్ ఎంపీపీ వడ్డి గంగ జడ్పిటిసి గౌతమి,వైస్ ఎంపీపీ కొనుకు గౌతమీ,తిక్క ప్రసాద్, దత్తుడు రాజు, నాని రాజు , దాసరి రాము, నాతి శ్రీను,చెల్లిబోయిన శ్రీనివాస్,కొనుకు బాపూజీ,కుంచే నరేంద్ర,పల్లి జేమ్స్,బళ్ళ శ్యామ్, దాసం శ్రీరామ చంద్రమూర్తి,యళ్లమెల్లి బోస్,గుణిశెట్టి చినబాబు, శేఖర్,పలువురు ఎంపీటీసీ లు, సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమలాపురం లో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న టి. డి. పి. జనసేన నాయకులు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

అమలాపురం పట్టణంలో 29, 30, వార్డులలో ఉమ్మడి తెలుగుదేశం అసెంబ్లీ అభ్యర్థి అయితా బత్తుల ఆనందరావు, పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్, కి మీ రెండు ఓట్లు సైకిల్ గుర్తుకి ఓటేసి గెలిపించాలంటూ ప్రచారం రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి మెట్ల రమణబాబు, ప్రధాన కార్యదర్శి అల్లాడి సోంబాబు, వి ఎస్ ఎన్ పూర్ణిమ, పెంచేటి విజయలక్ష్మి,నల్ల శ్రీధర్, కంచిపల్లి అబ్బులు, ఏడిద శ్రీను, నానాజీ,ఆర్డిఎస్ ప్రసాద్,అడపా ప్రసాద్,లింగోలు పండు,యాళ్ల సతీష్,దామిశెట్టి కుమార్,కొప్పుల నాగమానస, వాకపల్లి వెంకటేశ్వరరావు,ఇసుకబట్ల రఘుబాబు,గెల్లా మీనాకుమారి,తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ నల్ల స్వామి, కర్రీ రామస్వామి, మెట్ల సత్య, అయితా బత్తుల కిరణ్, భాస్కర్ల రామకృష్ణ, శెట్టి బత్తుల దిన్ష్ బాబు,బోణం సత్తిబాబు,గంపల దుర్గాప్రసాద్,పలివెల శ్రీను,దంగేటి శ్రీను,కాశిన జయనాథ్, కుంచే రమేశ్, బొంతు వెంకటరమణ, పితాని శ్రీను,అనుపోజు శ్రీను, జయంతి సురేశ్,రేవు నవీన,యనమదల లక్ష్మి,పేరూరి విజయలక్ష్మి,అప్పారి సుశీల, గెద్దాడ సత్యవాణి,కైరం రాము,ఒంటెద్దు బాబు,కాతా లక్ష్మణరావు,పెద్దిరెడ్డి నాయిడు,మానేపల్లి సూర్యప్రకాశ్,సంసాని అనిల్,మాకిరెడ్డి ఆదినారాయణ రావు,అబ్బిరెడ్డి చంటి,చిక్కం శ్రీను,యాళ్ల బాబి,మట్టపర్తి సాయి,వాసంశెట్టి జగదీష్,....

## ఎన్నికల కోడ్ అమలు లో మెలుకవులు పాటించాలి

### ఎంపిడిఓ కృష్ణ మోహన్



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**

అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ ఎన్నికల కోడ్ అమలు మండల స్థాయి పర్యవేక్షణ కమిటీ సభ్యులు కు అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ నామినేషన్ల పరిశీలన పూర్తి అయినందున గ్రామాల్లో అభ్యర్థులు ప్రచారం ముమ్మరంగా చేసే అవకాశం ఉన్నందున గ్రామాల్లో తిరిగే ప్రచార వాహనాలు, నిర్వహించే సభలు, మైక్ ,ర్యాలీ లకు అమలాపురం రిటర్నింగ్ అధికారి అనుమతి చూపమని నిర్వాహుకలను అడగాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అందరు సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ద్వారా తమ ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు. వాహనాల తనిఖీ మొక్కుబడిగా కాకుండా క్షుణ్ణంగా చేయాలని ఆదేశించారు.అనంతరం అల్లవరం లో వివిధ వాహనాలు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఎం ఈ ఓ ఏడుకొండలు, హెడ్ కానిస్టేబుల్ శేఖర్ బాబు, కానిస్టేబుల్ లక్ష్మి, ఎం సి సి పర్యవేక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత పంచాయతీలు ఏర్పాటు హర్షణీయం



**అత్తిలి, విశ్వం వాయిస్ దినపత్రిక:**

వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో దళిత జాతి చిరకాల స్వప్నం అయినటువంటి దళిత పంచాయతీలు ఏర్పాటుకు హామిని ప్రకటించినందుకు గాను ఆనందోత్సాహాలతో అత్తిలి చిన్నపేట నందు గల అంబేద్కర్ విగ్రహానికి అభ్యుదయ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్తిలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోరుకొల్లు వెంకట్రావు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు నూకపెయ్యి రామకృష్ణ,ఎస్సీ నాయకులు బుదితి సుజన్ కుమార్, ఇంజే రమేష్, వరిఘేటి చంద్రరావు, కుసుమే రాజు,మురాల రాము,వరిఘేటి కృష్ణ,కొల్లాపు ఏసు,వరిఘేటి వెంకట తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే బి.సి.వై పార్టీని గెలిపించండి

### - రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గిరాల శ్రీదేవి

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ దినపత్రిక:**

రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే బి సి వై పార్టీని గెలిపించాలని రాజమండ్రి రూరల్ నియోజకవర్గం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గిరాల శ్రీదేవి అన్నారు. రాజ మహేంద్రవరం రూరల్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ బి సి వై మేనిఫెస్టోను ప్రతి ఒక్కరికి వివరించారు. బి.సి.వై అధికారంలో కి వస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. వైసిపి పాలనలో అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ చెరుకు రైతు గుర్తుపై ఓటు వేసి తనన్ను గెలిపించాలని కోరారు. రాజమండ్రిలో ఎక్కడికి వెళ్లినా తమకు అమితమైన ఆదరణ లభిస్తుందని రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేగా రూరల్ లో నేనే గెలుస్తానని తెలిపారు.ఈ కార్యక్రమాని కి మహిళలు,భారత చైతన్య యోజన పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# భవిష్యత్తును మార్చే ఎన్నికలు

### జగన్ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి

### -నెల్లూరు జిల్లా సభల్లో చంద్రబాబు



**విశ్వం వాయిస్ న్యూస్:** వైసిపి మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్ అని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. టిడిపి రిలీజ్ చేసిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని పేర్కొన్నారు. వైసిపి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఈ ఎన్నికలు రాష్ట్ర ప్రజల భవిష్యత్తును మార్చబోతున్నాయని పేర్కొన్నారు. శనివారం ఆయన నెల్లూరు జిల్లా ఆత్మకూరులోనూ, బుచ్చిరెడ్డిపాలెంలోనూ నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభల్లో ప్రసంగించారు. వైసిపి ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో జగన్ రాజీనామా పత్రంలా ఉందని వ్యాఖ్యానించారు. కలెక్టరేట్లను, రైతు బజార్లను తాకట్టు పెట్టి మరీ అప్పులు తెచ్చారని విమర్శించారు. రూ.14 లక్షల కోట్లు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేశారని, యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా వారి భవిష్యత్తో ఆడుకున్నారని, విమర్శించారు. ప్రభుత్వోద్యోగులను జగన్ బానిసలుగా చూస్తున్నారని, మద్యం దుకాణాల వద్ద ఉపాధ్యాయులను కాపలా పెట్టారని వివరించారు. ఐదేళ్లలో ఒక్క రహదారైనా వేశారా? అని ప్రశ్నించారు. బటన్ అందరూ నొక్కుతారని, బటన్ నొక్కడానికి సిఎం కావాలా? అని ప్రశ్నించారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చేది ఎన్డిఎ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్, భాజపాతో ఉండనని చెబుతున్న జగన్‌కు కేంద్రంలో ఎవరికి మద్దతిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. నేరాలు, ఘోరాలు చేయడంలో జగన్ పిహెచ్‌డి చేశారని విమర్శించారు. దోచుకోవడం, దాచుకోవడంలో మంచి ఎక్స్‌పర్ట్ అని ఆరోపించారు. రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగుతోందని, దాన్ని అంతమొందించాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను జగన్ తుంగలో తొక్కారన్నారు. మద్యపాన నిషేధం అమలు చేస్తానని చెప్పి రాష్ట్రంలో విచ్చలవిడిగా జగన్ బ్రాండ్ మద్యం అమ్మకాలు చేస్తున్నారని, ఆడపడుచుల మంగళ సూత్రాలు తెంచుతున్నారని విమర్శించారు. ప్రభుత్వోద్యోగులకు సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేస్తానని చెప్పి మోసగించారన్నారు. తాము అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగులు ఇస్తామని, ఏటా డిఎస్‌సి ప్రకటన ఇస్తామని, తొలి సంతకం డిఎస్‌సి ప్రకటనపైనే చేస్తానని, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని, అంగన్‌వాడీ కార్యకర్తలు, హోంగార్డుల జీతాలు పెంచుతామని హామీ ఇచ్చారు.

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం

### రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించుకోవాలి

### రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక నేతల పిలుపు

### బాబూరావు విజయాన్ని కాంక్షిస్తూ సింగ్‌నగర్‌లో రోడ్ షో

**విశ్వం వాయిస్ న్యూస్**

మోడీ పాలనలో రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థలన్నీ నాశనమవుతున్నాయని పలువురు వక్తలు అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగం, లౌకిక విలువలు, ఫెడరలిజం వంటి వాటిని కాపాడుకోవాలంటే ఇండియా వేదిక అభ్యర్థులను తప్పక గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం సెంట్రల్ నియోజకవర్గం అభ్యర్థి చిగురుపాటి బాబూరావు విజయాన్ని కాంక్షిస్తూ భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం విజయవాడలో రోడ్ షో నిర్వహించారు. అరండల్‌పేట (కూర్మయ్య వంతెన సెంటర్) నుంచి ప్రారంభమైన రోడ్ షో సత్యనారాయణపురం శివాజీకేఫ్ సెంటర్ మీదుగా అజిత్ సింగ్‌నగర్ డాబాకొట్ల సెంటర్ వరకు సాగింది. అక్కడ నిర్వహించిన కార్యక్రమంలో భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రాల హక్కులు, ప్రజల భవిష్యత్‌ను విస్మరించిన వైసిపి, టిడిపి నేతలు రాజకీయ స్వార్థంతో, వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని మోడీ వద్ద తాకట్టుపెట్టారని విమర్శించారు. మరోసారి మోడీ అధికారంలోకి వస్తే ఈ దేశం నియంతృత్వంలోకి వెళ్తుందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విజయవాడ నగరాభివృద్ధి కోసం బాబూరావును



గెలిపించాలని కోరారు. ప్రముఖ ఇంజనీర్ కె.విజయరావు మాట్లాడుతూ నిరుద్యోగం, అవినీతి, సామాజిక అసమానతలు పెరిగిపోతున్న ప్రస్తుత తరుణంలో ఎన్నికలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు.

ప్రత్యేక హోదా సాధన సమితి నాయకులు చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఎం అభ్యర్థి సిహెచ్. బాబూరావును గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మాజీ ఐఎఎస్ అధికారి బండి శ్రీనివాస్ మాట్లాడుతూ%౯౦% దేశ ప్రజలకు తీవ్ర హాని చేస్తున్న బిజెపి, టిడిపి, వైసిపిలను చిత్తుగా ఓడించాలని కోరారు. సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావు మాట్లాడుతూ.. రాజధాని లేని రాష్ట్రంగా చేసిన బిజెపి, టిడిపి, వైసిపిలకు ప్రజలు ఓటుతో బుద్ధిచెప్పాలని కోరారు. ఆటో, భవన నిర్మాణం, చిరు వ్యాపారులు, మోటార్ తదితర రంగాల కార్మికులు, ప్రజలు తీవ్ర కష్టాల్లో ఉన్నారని తెలిపారు. ప్రజల సమస్యలపై నింతరం పోరాడుతున్న తమను గెలిపించాలని కోరారు.

# కల్లుగీత కార్మికులపై కేసులు ఎత్తివేస్తాం మద్యం వ్యాపారిలా జగన్

### ప్రజారాజ్యం విలీనానికి కారకుడు కన్నబాబు

### ప్రచార సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్

కల్లుగీత కార్మికులపై అక్రమంగా తొమ్మిది వేల కేసులు పెట్టారని, కూటమి అధికారంలోకి రాగానే ఈ కేసులను ఎత్తివేస్తామని జనసేన అధినేత పవన్ కల్యాన్ హామీ ఇచ్చారు. గత ఎన్నికల సమయంలో మద్యపాన నిషేధం అమలు చేస్తానని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత తానే మద్యం వ్యాపారిలా జగన్‌మోహన్‌రెడ్డి మారిపోయారని విమర్శించారు. శనివారం రాత్రి కాకినాడ రూరల్ నియోజకవర్గం ఇంద్రపాలెం, పెద్దాపురం నియోజకవర్గం సామర్లకోటలో జరిగిన వారాహి విజయ భేరి ప్రచార సభల్లో పవన్ ప్రసంగించారు. జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత రూ.41 వేల కోట్లను మద్యం ద్వారా అక్రమంగా సంపాదించారని ఆరోపించారు. మిథున్‌రెడ్డి కంపెనీల నుంచి వస్తున్న నాసిరకం మద్యం రాష్ట్రంలో ఏరులై పారుతోందని విమర్శించారు. ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయడానికి ముఖ్య కారకులు కన్నబాబు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న డొక్కు స్కూటర్‌పై తిరిగిన వ్యక్తి, పిలిస్తే పరిగెత్తుకుని వచ్చే వ్యక్తి నేడు ఎమ్మెల్యే అయిన తరువాత అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వాకలపూడిలో అక్రమ లే అవుట్ల వ్యవహారంలో అనేక మంది బాధితులు కన్నబాబు తీరుపై మండిపడుతున్నారన్నారు. ఎక్కడ లేఅవుట్లు వేసినా ఆయనకు భారీగా ముడుపులు



సమర్పించుకోవాల్సి వస్తుందని, కన్నబాబు, ఆయన కుటుంబ సభ్యుల వేధింపులు భరించలేక ఓ వైద్యుడు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. చిరంజీవిని జగన్ అవమానిస్తే కనీసం కన్నబాబు స్పందించలేదని ధ్వజమెత్తారు. కాపులకు రిజర్వేషన్ ఇవ్వడం కుదరదు అని జగన్ చెప్పినప్పుడు.. కన్నబాబు పక్కనే ఉన్నా ఏమీ మాట్లాడలేని స్థితిలో ఉన్నారన్నారు. ఒక దళిత యువకుడిని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన అనంతబాబుని కాకినాడ పార్లమెంటు వైసిపి అభ్యర్థి సునీల్ తన పక్కనే తిప్పుకుంటున్నారని మండిపడ్డారు. కన్నబాబు, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి వంటి అక్రమార్కుల అంతు తేలుస్తానని హెచ్చరించారు.

అందుకోసమే తాను ఈ జిల్లా నుంచి పోటీ చేస్తున్నానని చెప్పారు. కూటమి బలపర్చిన జనసేన, టిడిపి, బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఆయన వెంట కాకినాడ పార్లమెంట్ జనసేన అభ్యర్థి తంగెళ్ల ఉదరుశ్రీనివాస్, కాకినాడ రూరల్ అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీ, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి తదితరులున్నారు.

## చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయాలి...

### అమలాపురం ఎన్ డి ఏ అభ్యర్థి ఆనందరావు



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**

అమలాపురం నియోజకవర్గం అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామంలో ఎన్నికల ప్రచారం. మండల పార్టీ అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు , గ్రామ కమిటీ అధ్యక్షులు మంతెన సురేష్ రాజు ఆధ్వర్యంలో అమలాపురం మాజీ శాసన సభ్యులు మరియు నియోజకవర్గం ఇంచార్జ్ అమలాపురం నియోజకవర్గం తెలుగు దేశం జనసేన బి జె. పి. పార్టీ ఉమ్మడి అభ్యర్థి అయితా బత్తుల ఆనందరావు ఎన్నికల ప్రచారం ప్రారంబించారు. ఇంటి ఇంటి కి వెళ్లి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులను గెలిపిచాలి అని ఓటర్ ని అభ్యర్థించారు. చంద్రబాబు ని ముఖ్య మంత్రి చేయాలి అని చంద్రబాబు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలు కు వివరించారు. రెండు ఓట్లు సైకిల్ గుర్తు పై ఓటు వేసి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించండి అని కోరారారు.. అనంతరం అధిక సంఖ్యలో యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యాలయ నిర్వహణ కార్యదర్శి మెట్ల రమణబాబు మరియు టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తోట ఆధ్వర్యంలో పాస్టర్స్ ఆత్మీయ సమావేశం



**అమలాపురం / రామచంద్రపురం ( విశ్వం వాయిస్ న్యూస్ )**

మండపేట నియోజకవర్గం వైసిపి అభ్యర్థి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో శనివారం మండపేటలో మండపేట నియోజకవర్గ పాస్టర్స్ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు పాల్గొని ప్రసంగించారు. వచ్చే ఎన్నికలలో వైయస్ఆర్ పీకి ఓటు వేయాలని తెలిపారు. రమణారావుతోపాటు పాస్టర్ కుంచే పేతురు, అమలాపురం నియోజకవర్గం కు చెందిన వైసిపి నాయకులు పినిపే జయరాజు,కుంచే బాబులు,గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కూటమి మహిళలతో పాదయాత్రలో జనసేన నాయకులు అనుశ్రీ సత్యనారాయణ

### - ఎన్డీఏ కూటమిలో ప్రజలందరూ బాగుండాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**

శనివారం సాయంత్రం స్థానిక డీలక్స్ సెంటర్ వద్దనుండి కోటగుమ్మం శివునిబొమ్మ వద్ద వరకు మహిళలతో పాదయాత్రలో జనసేన టిడిపి బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ మరియు జనసేన టిడిపి బిజెపి ఎంపీ అభ్యర్థి పురందేశ్వరితో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జనసేన పార్టీ రాజమండ్రి సిటీ అనుశ్రీ సత్యనారాయణ ఈ సందర్భంగా అనుశ్రీ మాట్లాడుతూ ఈ వైసిపి పాలనలో చిన్న వ్యాపారస్తు నుంచి పెద్ద వ్యాపారస్తుల వరకు అందరూ బాధపడుతున్నారని రాబోయే రోజుల్లో ఎన్డీఏ ప్రభుత్వం వస్తుందని ప్రజలందరికీ మంచి జరుగుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, టిడిపి నాయకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కోనసీమ తిరుపతి వాడపల్లి పోటెత్తిన భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు

**కొత్తపేట ఆత్రేయపురం ఏప్రిల్ 27 విశ్వ వాయిస్ న్యూస్**



శనివారం ప్రత్యేక దర్శనం ద్వారా ఆదాయం రు. 19,36,896/- అన్నప్రసాద విరాళం ఆదాయం రు. 1,63,567/- సేవలు వల్ల ఆదాయం రు..23,950/- లడ్డు విక్రయిం రు.4,73,370/- విరాళములు ద్వారా ఆదాయం రు.1,751/-ఆన్లైన్ ద్వారా ఆదాయం రు.1,39,400/- వెరసి రు.27,38,934/- లు ఆదాయం వచ్చినది అని ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలియజేశారు.

## సినీ వాయిస్ CINEMA




# అనుపమ ఏ మాత్రం తగ్గడం లేదుగా!

**'టిల్లు స్క్వేర్'లో అలరించిన అనుపమ - షుటింగు దశలో ఉన్న 'పరదా' సినిమా**

**గ్రామీణ యువతిగా కనిపించనున్న అనుపమ - ఫస్టులుక్ తోనే యూత్ ను ఆకట్టుకున్న బ్యూటీ**

మొదటి నుంచి కూడా అనుపమ పరమేశ్వరన్ నటన ప్రధానమైన పాత్రలను చేస్తూ వెళుతోంది. నిత్యా మీనన్ .. సాయిపల్లవి తరువాత, గ్లామరస్ పాత్రలకు కాస్త దూరంగా ఉంటూ, నటనతో మెప్పించే కథానాయికల జాబితాలో అనుపమ కూడా చేరిపోతుందని అంతా అనుకున్నారు. కానీ హఠాత్తుగా అనుపమ తన పద్ధతిని మార్చుకుంటూ, 'టిల్లు స్క్వేర్'లో మెరిసింది. ఈ సినిమాలో గ్లామర్ ఘాటు పెంచేసింది. ఈ తరహా పాత్రలలో అనుపమను చూస్తామని అనుకోని ఆడియన్స్ ఆశ్చర్యపోయారు. ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో తట్టుకుని నిలబడాలంటే ఆ మాత్రం గ్లామర్ డోస్ పెంచాల్సిందే అని కొంతమంది సరిపెట్టుకున్నారు. ఇకపై అనుపమ ఇలానే దూకుడు చూపిస్తుందేమో అనుకున్నారు. కానీ అనుపమ తనకి ముందు నుంచి ఉన్న క్లీన్ ఇమేజ్ కి తగినట్టుగా 'పరదా' అనే ఒక సినిమా చేస్తోంది. విజయ్ - శ్రీనివాసులు - శ్రీధర్ నిర్మిస్తున్న ఈ సినిమాకి, ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తున్నాడు. రీసెంటుగా వదిలిన ఫస్టులుక్ ఈ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఆచార వ్యవహారాలు ప్రభావితం చేసే ఒక సాధారణమైన గ్రామీణ యువతిగా అనుపమ కనిపిస్తోంది. పరిస్థితులను ఎదిరించి సాగే ప్రేమకథగా ఈ సినిమా రూపొందుతోందని తెలుస్తోంది.



# మనసంతా వాటిపైనే...

'మల్లీశ్వరి' సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులను అలరించిన కత్రినా కైఫ్ బాలీవుడ్‌లో తిరుగులేని స్టార్‌గా ఎదిగింది. తన అందం, అభినయంతో బాలీవుడ్‌లో అభిమానులను సంపాదించుకున్న ఈ బ్యూటీకి ఇప్పుడు అవకాశాలు కాస్త సన్నగిల్లాయి.

'కెరీర్‌లో ఎత్తుపల్లాలు సహజమే.. మంచి అవకాశాలను అందిపుచ్చుకుని మరోసారి బిజీ అవుతాన'ని నమ్మకంగా చెబుతున్నదీ క్యాట్.

'హిందీలో బూమ్ తర్వాత తెలుగులో మల్లీశ్వరి సినిమాతో కెమెరా ముందు నటించడం ప్రారంభించాను. నా సినీ ప్రయాణంలో ఎంతో నేర్చుకున్నాను. కొన్ని సినిమాల తర్వాత దర్శకనిర్మాతలతో అన్ని విషయాలపైనా చర్చించడం అలవాటు చేసుకున్నాను. నేను అనుకున్నవన్నీ సాధించాను. ఇటీవల హాలీవుడ్ సినిమాలో నటించే అవకాశం వచ్చింది. అయితే, కొన్ని కారణాల వల్ల ఆ చాన్స్ మిస్ చేసుకోవాల్సి వచ్చింది. భవిష్యత్తులో మళ్లీ ఆఫర్ వస్తుందని ఆశిస్తున్నా. ఇకపోతే, నా అభిమానుల అంచనాలకు తగ్గట్టుగా మంచి పాత్రలు ఎంచుకుంటున్నా. ఎలాంటి కథలు ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారో అని ఆలోచించి నిర్ణయం తీసుకుంటున్నా. ఏదిఏమైనా నా మనసు మాత్రం సినిమాలపైనే ఉంటుంది.' అని చెప్పుకొచ్చింది కత్రినాకైఫ్.

# అవి నా జీవితంలో చీకటి రోజులు!

"నా జీవితంలోనే నేను అనుభవించిన ఓ చీకటి దశ ఇద"ని అంటోంది నాయిక ప్రియాంక చోప్రా. బాలీవుడ్‌లోనే కాదు.. హాలీవుడ్‌లోనూ తన నటనతో ప్రేక్షకులను మెప్పిస్తూ.. ఇప్పటికే తానెంటో నిరూపించుకుంది ఈ భామ. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. హాలీవుడ్‌లో తన ప్రారంభ రోజుల్లో ఎదురైన సవాళ్ల గురించి తెలిపింది. "ఇది నాకు తెలియని పరిశ్రమ. ఇక్కడ ప్రజలు ఎలా ఉంటారో కూడా అవగాహన లేదు. కనీసం నాకు ఫోన్ చేసే స్నేహితులు లేరు. ఎన్నో సమయాల్లో ఒంటరిగా ఉన్నాను. నా కెరీర్‌లోనే నేను ఎదుర్కొన్న చీకటి రోజులివి. నా దేశంలో ఒక ప్రముఖ నటిగా గుర్తింపు తెచ్చుకున్నప్పటికీ.. మళ్లీ మొదటి నుంచి నా పనిని ప్రారంభించాల్సి వచ్చింది. నాకెదురైన అవమానాలనే అనుభవాలుగా భావించి.. నేనెంటో నిరూపించుకోవాలని నా పనిపై దృష్టి పెట్టాను. ఎన్నో ఎదురు దెబ్బలు, తిరస్కరణలను తట్టుకొని ధైర్యంగా ముందుకు సాగాను. అదే ఈ రోజు నన్ను ఈ స్థాయిలో నిలబెట్టింద"ని అంది. "ఎన్ని కష్టాలు వచ్చినా వాటిని పరిష్కరించుకొని ఎదుర్కొనే సత్తా నాకుంది. కానీ..కొన్ని పరిష్కారం లేని సమస్యలు ఉంటాయి. కొన్ని కొన్ని పరిస్థితుల్లో వాటిని అంగీకరించక తప్పదు. కాబట్టి వాటితో పోరాడడం కంటే అదొక గుణపాఠంలా భావించి ముందుకు సాగడమే మంచిద"ని చెప్పుకొచ్చింది ప్రియాంక.



## క్రీడా వాయిస్

# రన్నరప్‌గా షన్విత జోడీ



కిగాలి: ఐటీఎఫ్ జూనియర్ సర్క్యూట్ టెన్నిస్ టోర్నమెంట్లో తెలుగమ్మాయి షన్వితరెడ్డి రన్నరప్‌గా నిలిచింది. అండర్-18 డబుల్స్ తుది పోరులో షన్విత-లారా చానోవా (చెక్) జంట 3-6, 1-6తో సెల్లా జిమోవిచ్ (సెర్బియా)-నేహా కృష్ణన్ (అమెరికా) జోడీ చేతిలో పరాజయం చవిచూసింది. సెమీస్‌లో షన్విత ద్వయం 6-2, 6-3తో సిల్వియా కాలిమన్ (స్పెయిన్)-కరీనా వోజ్నియాక్ (పోలెండ్) జంటపై గెలిచింది. పటాన్‌చెరుకు చెందిన షన్విత.. విజయ్ టెన్నిస్ అకాడమీలో శిక్షణ పొందుతోంది.

**ప్రపంచకప్ జట్టు ఎంపిక ఆలస్యం**

దిల్లీ: టీ20 ప్రపంచకప్‌లో పాల్గొనే భారత జట్టు ప్రకటన ఆలస్యం కానుంది. శనివారం కెప్టెన్ రోహిత్ శర్మ దిల్లీలో ఐపీఎల్ మ్యాచ్ ఆడగా.. సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అజిత్ అగార్కర్ కూడా ఆ నగరంలోనే ఉన్నాడు. ఇదే రోజు సెలక్షన్ కమిటీ సమావేశం జరుగుతుందని.. అందులో రోహిత్‌తో పాటు కోచ్ ద్రవిడ్ కూడా పాల్గొంటాడని.. జట్టును కూడా ప్రకటిస్తారని వార్తలొచ్చాయి. కానీ జట్టు ఎంపికకు ఇంకా సమయం పడుతుందని.. తుది గడువు అయిన మే 1లోపు ఎప్పుడైనా జట్టును ప్రకటించవచ్చని తెలిసింది. ఐపీఎల్‌లో యువ ఆటగాళ్ల ప్రదర్శనను మరింతగా పరిశీలించేందుకే సెలక్టర్లు సమయం తీసుకుంటున్నట్లు సమాచారం. వెస్టిండీస్, అమెరికా సంయుక్తంగా ఆతిథ్యమిచ్చే టీ20 ప్రపంచకప్ జూన్ 2న ఆరంభమవుతుంది.

**ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ నిర్వహించాలంటే..**

దిల్లీ: భారత యువ సంచలనం గుకేశ్, డిఫెండింగ్ ఛాంపియన్ డింగ్ లిరెన్ మధ్య ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ నిర్వహించాలని ఆశిస్తున్న భారత్ అందుకోసం రూ.80 కోట్లు ఖర్చు పెట్టుకోవాల్సి ఉంటుంది. ఫిడె ఈ విషయం వెల్లడిస్తూ.. ఈవెంట్ నిర్వహణకు బిడ్‌లు ఆహ్వానించింది. టోర్నీ బడ్జెట్ కింద సుమారు రూ.71 కోట్లు ఖర్చయితే.. నిర్వహణ వ్యయం పేరిట ఫిడేకు రూ.9 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. గుకేశ్-డింగ్ లిరెన్ మధ్య ఈ 14 మ్యాచ్‌ల ఈ సమరం నవంబర్ 20-డిసెంబర్ 15 మధ్య జరిగే అవకాశం ఉంది. విజేతకు ప్రైజ్‌మనీగా రూ.20 కోట్లు దక్కుతాయి. 2023తో పోలిస్తే మూడు కోట్లు ఎక్కువ. గుకేశ్-లిరెన్ మధ్య ప్రపంచ చెస్ టైటిల్ పోరుకు ఆతిథ్యమిచ్చేందుకు బిడ్ దాఖలు చేస్తామని అఖిల భారత చెస్ సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) కొత్త కార్యదర్శి దేవ్ పటేల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్‌కు ఆతిథ్య హక్కులు దక్కితే.. నిరుడు చెస్ ప్రపంచకప్ జరిగిన గుకేశ్ సొంత నగరం చెన్నైలోనే ఈ ఈవెంట్‌ను కూడా నిర్వహించే అవకాశాలున్నాయి.

**భారత్‌కు మరో 5 పతకాలు**
**ఆసియా అండర్-20 అథ్లెటిక్స్**

దిల్లీ: ఆసియా అండర్-20 అథ్లెటిక్స్‌లో భారత క్రీడాకారుల జోరు కొనసాగుతోంది. శనివారం ఈ పోటీల్లో భారత్‌కు మరో అయిదు పతకాలు దక్కాయి. మహిళల 5 వేల మీట ట్రాక్ రేసులో ఏక్తా దే (16:49.70 సె) రజతం నెగ్గగా.. సునీతా దేవి (16:52.54 సె) కాంస్యం సాధించింది. పురుషుల 3 వేల మీటర్ల పరుగులో గౌరవ్ భాస్కర్ (8:31.20 సె) రజతం, వికాస్ (8:33.00 సె) కాంస్యం గెలిచారు. మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో ఉన్నతి అయ్యప్ప (13.65 సె) కాంస్యం సాధించింది.

**ఆర్యన్, జితేశ్ విజయాలు**

అస్తానా (కజకిస్థాన్): ఆసియా అండర్-22, యూత్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత క్రీడాకారులు ఆర్యన్, జితేశ్ శుభారంభం చేశారు. శనివారం ఆరంభమైన టోర్నీలో ఆర్యన్ 51 కేజీల విభాగంలో 5-0తో జో హైయాన్ (దక్షిణ కొరియా)ను చిత్తు చేశాడు. జితేశ్ సైతం 5-0తోనే చెన్ యు (చైనీస్ తైపీ)ని మట్టికరిపించాడు. మిగతా భారత బాక్సర్లు ఆదివారం తమ తొలి బౌట్ ఆడతారు.

# ముంబయిని ఊరించి చేజారిన విజయం...

## భారీస్కోర్ల మ్యాచ్ లో ఢిల్లీ విన్నర్

**అరుణ్ జైట్లీ స్టేడియంలో పరుగుల వాన**

**ఢిల్లీ, ముంబయి ఇండియన్స్ మ్యాచ్ లో మొత్తం 504 పరుగుల నమోదు**

**మొదట 20 ఓవర్లలో 4 వికెట్లకు 257 పరుగులు చేసిన ఢిల్లీ క్యాపిటల్స్**

**ఛేదనలో 9 వికెట్లకు 247 పరుగులు చేసిన ముంబయి**

కేవలం 10 పరుగుల తేడాతో ఢిల్లీ విజయం

ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో పరుగుల వర్షం కురిసింది. ఢిల్లీ క్యాపిటల్స్, ముంబయి ఇండియన్స్ మధ్య మ్యాచ్ లో మొత్తం 504 పరుగులు నమోదయ్యాయంటే బ్యాట్స్ మెన్ ఏ రేంజిలో వీరవిహారం చేశారో అర్థమవుతుంది.

ఈ మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ 10 పరుగుల తేడాతో విజయం సాధించినప్పటికీ, లక్ష్యానికి చేరువగా వచ్చిన ముంబయి ఇండియన్స్ కూడా తన పోరాటపటిమతో ఆకట్టుకుంది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 257 పరుగుల భారీ స్కోరు సాధించింది. లక్ష్యఛేదనలో ముంబయి ఇండియన్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 247 పరుగులు నమోదు చేసింది. ఆఖర్లో టిమ్ డేవిడ్ అవుట్ కావడం ముంబయికి మ్యాచ్ ను దూరం చేసింది.



ముంబయి ఇన్నింగ్స్ లో ఓపెనర్ ఇషాన్ కిషన్ 20, సూర్యకుమార్ యాదవ్ 26 పరుగులు చేశారు. రోహిత్ శర్మ 8 పరుగులకే అవుటై నిరాశకు గురిచేశాడు. దాంతో ముంబయి ఇండియన్స్ 65 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. ఈ దశలో తిలక్ వర్మ, కెప్టెన్ హార్దిక్ పాండ్యా జోడి ఎదురుదాడికి దిగింది. హార్దిక్ పాండ్యా 24 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులతో 46 పరుగులు చేసి రసిక్ సలామ్ బౌలింగ్ లో వెనుదిరిగాడు. ఆ తర్వాత వచ్చిన నేహల్ వధేరా (4) వెంటనే అవుటైనా... టిమ్ డేవిడ్ రూపంలో తిలక్ వర్మకు మంచి జోడీ దొరికింది. వీరిద్దరూ ఎడాపెడా బాదేయడంతో ముంబయి విజయం ఈజీనే అనిపించింది. అయితే, టిమ్ డేవిడ్ ను ముఖేశ్ కుమార్ వికెట్ల ముందు దొరకబుచ్చుకోవడంతో ముంబయికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. టిమ్ డేవిడ్ 17 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులతో 37 పరుగులు చేశాడు. ఆ తర్వాత తిలక్ వర్మ కూడా రనౌట్ కావడంతో ముంబయి ఆశలు అడుగంటాయి. తిలక్ వర్మ 32 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సులతో 63 పరుగులు చేశాడు. ఆఖర్లో నబీ (7), పియూష్ చావ్లా (10) పోరాడినా లక్ష్యఛేదన వారి శక్తికి మించిన పనైంది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో రసిక్ సలామ్ 3, ముఖేశ్ కుమార్ 3, ఖలీల్ అహ్మద్ 2 వికెట్లు తీశారు.

**ఐపీఎల్ లో నేడు రెండు మ్యాచ్ లు**

ఐపీఎల్ లో ఇవాళ డబుల్ హెడర్ నిర్వహిస్తున్నారు. రెండో మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్, రాజస్థాన్ రాయల్స్ తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ కు లక్నోలోని వాజ్ పేయి స్టేడియం వేదికగా నిలుస్తోంది. టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్ బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ కు దిగిన లక్నో సూపర్ జెయింట్స్ 5 ఓవర్లు ముగిసేసరికి 2 వికెట్ల నష్టానికి 36 పరుగులు చేసింది. కెప్టెన్ కేఎల్ రాహుల్ 15, దీపక్ హుడా 13 పరుగులతో ఆడుతున్నారు.

# ఫిడే గ్రాండ్‌ప్రి బరిలో హంపి, హారిక

దిల్లీ: ఫిడే మహిళల చెస్ గ్రాండ్‌ప్రి సిరీస్‌లో భారత స్టార్లు కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక బరిలో దిగుతున్నారు. త్వరలో ఆరంభమయ్యే ఈ ఈవెంట్లో మరో భారత గ్రాండ్‌మాస్టర్ వైశాలి కూడా ఈ ఆడనుంది.

ఆరు టోర్నీలుగా ఈ గ్రాండ్‌ప్రి సిరీస్ జరగనుంది. ఇప్పటికే 14 మంది జీఎంలు ఈ సిరీస్‌లో ఆడేందుకు అర్హత సాధించారు. మరో ఆరుగురిని నిర్వాహకులు ప్రతిపాదించనున్నారు. ఈ టోర్నీలో టాన్ జాంగ్‌యీ, అలెగ్జాంద్రా కొస్తెనిక్, మరియా ముజ్‌చుక్, కేథరినా లాగ్నో, అనా ముజ్‌చుక్ లాంటి టాప్ ప్లేయర్లు పోటీలో ఉన్నారు.

డిఫెండింగ్ ఛాంపియన్ జువెన్ జువాన్ ఈ సిరీస్ నుంచి తప్పుకుంది. ఆమె స్థానంలో సారా ఖాదెమ్ (ఇరాన్) ఆడనుంది. గత ఫిడే గ్రాండ్‌ప్రి సిరీస్‌తో పోలిస్తే నిర్వాహకులు రెండు కీలక మార్పులు చేశారు. టోర్నీలను నాలుగు నుంచి ఆరుకి.. క్రీడాకారులను 14 నుంచి 20కి పెంచారు. ఆరు టోర్నీల్లో ఒక్కొక్కరూ మూడింట్లో మాత్రమే పాల్గొంటారు. సిరీస్ ముగిసిన తర్వాత టాప్-2 ప్లేయర్లు 2026 క్యాండిడేట్స్ టోర్నీకి అర్హత సాధిస్తారు.



విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్ CINEMA
- క్రైం వాయిస్
- హెల్త్ వాయిస్
- కిసాన్ వాయిస్
- విద్యా వాయిస్
- సక్సెస్ వాయిస్
- వనిత వాయిస్
- కిడ్స్ వాయిస్
- తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com